RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 350 - పేజీలు : 8- వెల :3 ఆదివారం 12, మే 2024

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌ల
వాస్తవ తెలంగాణ జిల్లాల వారీగా పని చేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్
కెమెరా మెన్స్
డివిజన్ రిపోర్టర్స్
మండల్ రిపోర్టర్స్
C2 తెలంగాణ
8499902850
SRI VENKATASAI MEDIA COMMUNICATIONS

## హై లైట్స్

### అవినీతి పరులంతా ప్రధాన మంత్రి పార్టీలోనే ఉన్నారు - అర్వింద్ కేజ్రీవాల్



ఢిల్లీ – వాస్తవ తెలంగాణ : ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో అరెస్టై శుక్రవారం జైలు నుంచి విడుదలైన ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్.. లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. తొలి రోజే అధికార బీజేపీపైన, ప్రధాని నరేంద్రమోదీపైన ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మరే పార్టీ కూడా ఆమ్‌ఆద్మీ పార్టీ అంతగా వేధింపులకు గురికాలేదని అన్నారు. అధికార బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ ఆమ్‌ఆద్మీ పార్టీని హింసించడమే ప్రధానమైన పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు.ప్రధాని నరేంద్రమోదీ ఎక్కడ మాట్లాడినా తాను అవినీతికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నానని చెబుతూ ఉంటాడని, వాస్తవానికి ఆయన పార్టీలోనే దొంగలు ఉన్నారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. పది రోజుల క్రితం కూడా కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తిని బీజేపీలో చేర్చుకున్నారని, అంతేగాక అతనికి డిప్యూటీ సీఎం పదవిని, మంత్రి పదవిని కట్టబెట్టారని విమర్శించారు. నిజంగా ప్రధాని మోదీ అవినీతిపై పోరాడాలని ఉంటే అది ఎలాగో ఈ కేజ్రీవాల్ నుంచి నేర్చుకోవాలని సూచన చేశారు.తాము ఢిల్లీలో అధికారం చేపట్టిన తర్వాత ఒక మంత్రి అవినీతికి పాల్పడినట్లు ఆధారాలు లభించాయని, దాంతో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసి, జైలుకు పంపించామని అర్వింద్ కేజ్రీవాల్ చెప్పారు. పంజాబ్‌లో కూడా ఆప్ సర్కారు ఏర్పాటైన తర్వాత ఒక అవినీతి మంత్రిని జైలుకు పంపామని తెలిపారు. అవినీతిపై పోరాటం అంటే అలా ఉండాలని, కానీ మీరు దొంగలందరినీ మీ పార్టీలో చేర్చుకుంటున్నారని, కానీ కేజ్రీవాల్‌ను మాత్రం జైలుకు పంపించారని విమర్శించారు.కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం అవినీతిపై పోరాటం కాదని ఆయన అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తే దేశంలో తమకు అడ్డుగా ఉన్న ఎవరినైనా అరెస్టు చేయవచ్చని మోదీ సర్కారు భావించిందని ఆరోపించారు. అవినీతిపై పోరాటం పేరుతో మోదీ అమలు చేస్తున్న ఈ ఆపరేషన్ పేరు 'వన్ నేషన్.. వన్ లీడర్' అని విమర్శించారు.

### వైసీపీ ప్రచారంలో పాల్గొన్న అల్లు అర్జున్



అమరావతి – వాస్తవ తెలంగాణ : టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ వైసీపీ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపాడు. దేశమంతటా ప్రస్తుతం ఎన్నికల హీట్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఇక ఆంధ్రప్రదేశ్‌లో లోక్ సభతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఈ ఎన్నికలలో ఇప్పటికే వైసీపీ, టీడీపీ–జనసేన పార్టీలు హోరాహోరీగా పోటీపడుతున్నాయి. టీడీపీ–జనసేన కూటమికి మద్దతుగా ఇప్పటికే తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు మద్దతు తెలుపుతున్నారు. అయితే హీరో అల్లు అర్జున్ కూడా జనసేనకు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలలో పిఠాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ భారీ మెజారిటీతో విజయం సాధించాలని అల్లు అర్జున్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. అయితే ఈ పోస్ట్ పెట్టిన రెండు రోజులకే తాజాగా వైసీపీ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపాడు అల్లు అర్జున్.

**అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి**



## 14 సీట్లు గెలిపిస్తే..



## తెలంగాణ తడాఖా చూపిస్తా కేసీఆర్

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆశ్చర్యకరమైన ఫలితాలు రాబోతున్నాయని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్‌కు 14 సీట్లు గెలిపిస్తే.. తెలంగాణ తడాఖా ఏందో దేశ రాజకీయాల్లో చూపిస్తానని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు.బీఆర్ఎస్ 12 లేదా 14 సీట్లు సాధిస్తుంది. ఆశ్చర్యకరమైన ఫలితాలు వస్తాయి. కాంగ్రెస్ కనీసం 9 స్థానాల్లో మూడో స్థానంలో ఉంది. బీజేపీ సెకండ్ ఉన్నా తమతో దూరంగా ఉంది. దీన్ని సద్వినియోగం చేసుకోవాలి. గోదావరి జలాలు దక్కించుకోవాలంటే, తెలంగాణ అస్థిత్వాన్ని కాపాడుకోవాలంటే ఈ కీలక సమయంలో కేంద్రంలో మనం కీలకంగా మారాలి. 14 సీట్లు గెలిస్తే తెలంగాణ తడాఖా ఏందో దేశ రాజకీయాల్లో చూపిస్తాను. ఇది మా తెలంగాణ అని తలెత్తుకునే విధంగా దేశ రాజకీయాలను శాసిస్తాం. ఒక ఒరవడిలో కాకుండా.. స్థిరంగా ఆలోచించి నిర్ణయం తీసుకని బీఆర్ఎస్‌నే గెలిపించాలి. బీఆర్ఎస్ ఇంటి పార్టీ. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టండి. బీజేపీకి ఓటేస్తే అశాంతి అజడి తప్ప ఏం రాదు. అదో పిచ్చి పార్టీ. ఢిల్లీ గులామ్‌లు గెలిచి సాధించేది ఏం లేదు. కాంగ్రెసోళ్లు కూడా ఏం చేయరు. ఢిల్లీ గులామ్‌ల కంటే తెలంగాణోళ్లు గెలిస్తేనే బెటర్. తమిళనాడు మనకు ఆదర్శం. తమిళనాడు ద్రవిడ పార్టీలను గెలిపిస్తరు కానీ బయటి పార్టీలను గెలపించరు. ఈ రెండు పార్టీలను ఖతం చేయాలి అని కేసీఆర్ కోరారు.కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. బస్సు యాత్రను విజయవంతం చేశారు. ఒక్కటే మాట మనవి చేస్తున్నా.. తెలంగాణ ఉద్యమం ప్రారంభించినప్పుడు నమ్మకం లేదు. 14 ఏండ్లు అద్భుతంగా పురోగమిచం రాష్ట్రాన్ని సాధించాను. ఆ తర్వాత పదేండ్లు పూల పొదరిట్టు మాదిరిగా అందర్నీ గౌరవిస్తూ నీట్ గా ఉండే తెలంగాణను తయారు చేశాను. తలసరి ఆదాయం పెంచాను. మౌలిక సమస్యలు తీర్చాను. ఈ రోజు అనుకోకుండా మొన్న ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో బీఆర్ఎస్ ఓడిపోయింది. ప్రజల తీర్పు శిరోధార్యం. ప్రతిపక్ష పాత్ర తప్పకుండా పోషిస్తాం అని కేసీఆర్ పేర్కొన్నారు.

## సొంతూర్లకు క్యూకట్టిన ఏపీ ప్రజలు..






### ఆర్టీసీకి చంద్రబాబు లేఖ

అమరావతి – వాస్తవ తెలంగాణ : ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఎక్కడెక్కడో సెటిలైన ఏపీవాసులు తరలివెళ్తున్నారు. ఎన్నికల పండుగలో పాల్గొనేందుకు సొంతూర్లకు వెళుతున్న వారితో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అలాగే సొంత వాహనాల్లో ఊర్లకు వెళ్తున్న వారితో హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద సందడి నెలకొంది. బస్సులు, రైళ్లల్లో సీట్లు దొరక్క ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే సమయంలో ఏపీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ వెబ్ సైట్లోనూ సాంకేతిక సమస్యలు తలెత్తడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. రిజర్వేషన్ కోసం ఎక్కువ మంది ప్రయత్నిస్తుండటంతో సర్వర్ మొరాయిస్తోంది. శనివారం ఉదయం నుంచే ఈ సమస్య తలెత్తటంతో టికెట్లు బుక్ చేసుకునేందుకు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మరోవైపు ప్రయాణికుల ఇబ్బందులు, ఏపీఎస్‌ఆర్టీసీ రిజర్వేషన్ వెబ్ సైట్‌లో సాంకేతిక సమస్య తలెత్తిన అంశం తన దృష్టికి రావటంతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు స్పందించారు. దీనిపై ఆర్టీసీ ఎండీ తిరుమలరావుకు లేఖరాశారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు వస్తున్న ఏపీవాసుల కోసం అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని చంద్రబాబు లేఖలో కోరారు. ఆర్టీసీ బస్సులను పెంచాలని.. దాని ద్వారా పోలింగ్ శాతం కూడా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా తెలంగాణ నుంచి ఏపీకి భారీగా ఓటర్లు వచ్చే అవకాశం ఉందని.. అదనపు బస్సులు ఏర్పాటు చేయడం వారికి ఉపయోగపడుతుందని లేఖలో పేర్కొన్నారు.

## మూగబోయిన మైకులు..




### ప్రచారానికి తెర, అమల్లో ఉండే ఆంక్షలివే..!

హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో నెల రోజులుగా హోరెత్తించిన మైకులు ఒక్కసారిగా మూగబోయాయి. ఎన్నికల ప్రచారానికి తెర పడింది. మే 11 శనివారం సాయంత్రం 5 గంటలతో ప్రచారపర్వానికి తెరపడింది. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకునేందుకు రాజకీయ పార్టీలు చివరి నిమిషం వరకూ సర్వశక్తులను ఒడ్డి ప్రచారం చేశాయి. రాష్ట్ర స్థాయి నేతలతో పాటు అగ్రనేతలు కూడా క్షేత్రస్థాయిలో దిగి ప్రచారం చేశారు. ఐదు గంటలకు ప్రచారపర్వం ముగిసిపోవటంతో.. ఒక్కసారిగా తెలంగాణ అంతా ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయింది. ఇక హైదరాబాద్‌లో స్థిరపడిన ఓటర్లంతా ఓట్ల పండుగ కోసం ఊర్లకు తరలివెళ్తున్నారుఇదిలా ఉంటే.. ఎన్నికల ప్రచారానికి తెరపడటంతో లోక్ సభ ఎన్నికల పర్వం కీలక ఘట్టానికి చేరుకుంది. మే 13 సోమవారం రోజున జరుగనున్న పోలింగ్‌కు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆ రోజు కోసం ప్రతి ఒక్కరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అటు రాజకీయ పార్టీల నేతలు కూడా ప్రలోభాలకు తెరతీసే అవకాశం ఉండటంతో.. పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. మరిన్ని ఆంక్షలు అమల్లోకి తీసుకొచ్చారు.ఆంక్షలివే.. ఉల్లంఘిస్తే కఠిన చర్యలే.. –ఎన్నికలు ముగిసే వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.– ఐదుగురు మించి ఎక్కడైనా గుమిగూడితే చర్యలు తీసుకుంటారు.– ఎన్నికలు ముగిసే వరకు రెండు రోజుల పాటు (మే 11 సాయంత్రం 5 గంటల నుంచి మే 13 సాయంత్రం 6 గంటల వరకు) వైన్ షాపులు, బార్లు మూసి ఉంచుతారు. లిక్కర్ అమ్మకాలు నిషిద్ధం.పోలింగ్ ముంగిట ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి కాబట్టి పోలీసులు డేగ కన్ను వేస్తారు.– ఎన్నికల ఊరేగింపులు, ర్యాలీలు, సినిమాలు, టీవీల ద్వారా ప్రచారం నిర్వహించడం నిషిద్ధం.– మొబైల్స్ ద్వారా ఎన్నికల సందేశాలను పంపించడం, ఒపీనియన్ సర్వేలు వెల్లడించడం నిషిద్ధం.– ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే రెండేళ్ల జైలు శిక్ష లేదా భారీ జరిమానా లేదా రెండు విధించే అవకాశం ఉంటుంది.

## పోరాడే వ్యక్తులే పార్లమెంటుకు వెళ్లాలి: కేటీఆర్



కరీంనగర్ – వాస్తవ తెలంగాణ : పదేండ్ల నిజం కేసీఆర్ పాలన, పదేండ్ల విషం బీజేపీ పాలన.. 150 రోజుల అబద్ధం రేవంత్ రెడ్డి పాలన మధ్య పోటీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. గత పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐదేండ్లలో బండి సంజయ్ గల్లీలో, ఢిల్లీలో ఎక్కడైనా కనిపించారా అని ప్రశ్నించారు. కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ కేంద్ర నిధులు తీసుకొచ్చారా అని నిలదీశారు. ప్రజల తరపున పార్లమెంటులో గళం విప్పిన నాయకుడు వినోద్ కుమార్ అని చెప్పారు. బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌కు మద్దతుగా హుజూరాబాద్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. అమిత్‌షా చెప్పులు మోయడం తప్ప సంజయ్ ఒక్కపనైనా చేశారా అని ఎద్దేవా చేశారు. కేంద్ర నిధులు రాబట్టే సత్తా వినోద్‌కు ఉందని తెలిపారు.కేసీఆర్ పాలన ఎలా ఉంది.. కాంగ్రెస్ పాలన ఎలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. ప్రలోభాలకు ప్రజలు లొంగవద్దని కోరారు. ఆరు గ్యారంటీల హామీ నెరవేర్చారా అని ప్రశ్నించారు. రూ.500 బోనస్ ఇస్తామన్న రేవంత్ హామీ ఏమైందని నిలదీశారు. రూ.2 లక్షల రుణమాఫీ అయ్యిందా..మోదీతో కలిసి చంద్రబాబు, రేవంత్‌రెడ్డిలు హైదరాబాద్‌పై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ కాశీ వేములవాడ ఆలయ అభివృద్ధికి మోదీ ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. తెలంగాణ సమస్యంలపై కేంద్రంతో మాట్లాడని ఎంపీ బండి సంజయ్ అవసరమా అని ప్రశ్నించారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు.

# ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయం

## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి







**సైనిక్ పురి, మే 11 ( వాస్తవ తెలంగాణ )**:మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా , డాక్టర్ ఏఎస్ రావు నగర్, చర్లపల్లి డివిజన్ లలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలో ఒక్క ఆర్టీసీ ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్క గ్యారెంటీ అమలు జరగడంలేదని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ కు పట్టం కడతారని పేర్కొన్నారు. స్థానికుడైన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి మల్కాజిగిరి అభివృద్ధికి ప్రజలు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో ఎంపీఆర్ ప్రచారం

## -సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం కాలనీలలో పాదయాత్ర







ఉప్పల్, మే 11 ( వాస్తవ తెలంగాణ ):మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సీతా మహేంద్ర రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. శనివారం ఉప్పల్ డివిజన్ లోని మల్లికార్జున్ నగర్ ,శేషసాయి నగర్ ,స్వరూప్ నగర్ ,పద్మావతి కాలనీ ,వెంకటేశ్వరా కాలనీ ,ఆనంద్ నగర్ ,సెవెన్ హీల్స్ కాలనీ తదితర కాలనీలలో ఈ పాదయాత్ర జరిగిందిఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతోనే మల్కాజ్గిరి నియోజకవర్గం లో అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సువర్ణ పాలన అందిస్తున్నట్టుగా గుర్తు చేశారు.కార్యక్రమంలో కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం, పాదయాత్ర నిర్వహించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

## అడుగడుగునా..జన నీరాజనాలు

## -బ్రహ్మరథం పడుతున్న ప్రజలు







హబ్సిగూడ, మే 11 ( వాస్తవ తెలంగాణ ): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఉదయం మల్కాజిగిరి పార్లమెంటు ఉప్పల్ నియోజకవర్గ పరిధి, లోని హబ్సిగూడా లోని గాంధీ గిరిజన కాలనీ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా నల్ల పోచమ్మ దేవాలయం , చిల్లా దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ పార్టీ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మారెడ్డి గడపగడపకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బస్తీల్లో ప్రతి గడప గడపకు వెళ్లి, కేసీఆర్ ప్రభుత్వంలో చేసిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను వివరించి, కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వెయ్యాలని అభ్యర్థించినారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఉద్యమ కారులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ హెచ్ బి కాలనీ లో కార్నర్ మీటింగ్ లో సునీత మహేందర్ రెడ్డి

## -సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

## -పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుతోనే ఇవ్వన్నీ సాధ్యం

## -మీర్పేట్ హెచ్ బి కాలనీ కార్నర్ మీటింగ్ లో పరమేశ్వర్ రెడ్డి







మౌలాలి, మే 11 ( వాస్తవ తెలంగాణ ):కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది లేని సంక్షేమ పాలన సాధ్యమన్నారు.ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాష్ గిరి లో జరిగిన కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ కోర్డినేటర్ కంది శ్రవణ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు.ఇతర పార్టీల నాయకులు, అభ్యర్థులు చెప్పె మాయమాటలు నమ్మి ఓటేసి మోసపోవద్దన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీత మహేందర్ రెడ్డి గెలిచి తీరాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు - టిపిసిసి మెంబర్ వినోద్ ముదిరాజ్







రామంతపూర్, మే 11 ( వాస్తవ తెలంగాణ ): మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని టిపిసీసీ మెంబర్ వినోద్ ముదిరాజ్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి రామంతపూర్ డివిజన్ 9 లో శనివారం ఆయన నాయకులు కార్యకర్తలు కలిసి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి చేతి గుర్తు పైన ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఇక్కడ సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించు కుంటే ఢిల్లీలో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చేయగలుగుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అహర్నిశలు కష్టపడి అత్యధిక ఓట్లు చేతి గుర్తుపై వేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మానూర్ లో సురేష్ షేట్కార్ గెలుపు ముమ్మర ప్రచారం



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మానూర్ మండల పరిధిలోని మానూర్ గ్రామంలో శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షేట్కార్ గెలుపు కోరుతూ వాడవాడలా లో గడపగడపకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మానూర్ మండల మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందన్నారు.రైతులందరికీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని ,మానూర్ గ్రామంలో భారీ మెజార్టీవ్వాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో మానూర్ మండల మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు రవీందర్,మాజీ సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ అంజనా, సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి,హన్మ గౌండ నారాయణ రెడ్డి శ్రీకాంత్ సాయిలు మల్లేష్ రాజు కిరణ్ చింతు వెంకటేష్ సంజీవులు జె విట్టల్ జె తుకారాం, రాములు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకానగర్ డివిజన్ లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ







**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**-చిల్కానగర్ డివిజన్ ప్రజలు అంటున్న మాట కెసిఆర్ ని వదలం కారుని మరువం : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

చిలుకానగర్, మే 11 ( వాస్తవ తెలంగాణ ):చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ , స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిల్కానగర్ డివిజన్ ల పార్లమెంట్ ఎలక్షన్ చివరి రోజు శనివారం ప్రచారంలో భాగంగా 500 బైక్లతో భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.సుమారు 500 బైక్లతో ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది.అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ర్యాలీలో పాల్గొనడం కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని నింపింది.చిలుకా నగర్ చౌరస్తా నుండి ఆదర్శనగర్ మీదుగా ఉప్పల్ మండే మార్కెట్ హనుమాన్ టెంపుల్ నుండి లిటిల్ ఫ్లవర్ కాలేజ్ వెనకాల నుండి పిస్తా హౌస్ చౌరస్తా నుండి కళ్యాణ్ పురి బ్యాంక్ కాలనీ వార్డు కార్యాలయం నుండి చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతం నుండి శివాలయం మీదుగా బొడ్రాయి నుండి మళ్లీ చిల్కానగర్ చౌరస్తా వరకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు , కార్యకర్తలు బ్రహ్మాండంగా ఎలక్షన్ ప్రచారం చేశారని, డివిజన్ ప్రజలు కూడా ఎంతో ఆప్యాయంగా మేము కచ్చితంగా కారు గుర్తుకే ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారని తెలిపారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై రామంతపూర్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ



రామంతపూర్, మే 11 (వాస్తవ తెలంగాణ ): రామంతాపూర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డీ ఆదేశాలమేరకు శనివారం ఎన్నికల ప్రచారం ముగింపు సందర్బంగా మల్కాజ్గిరి అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డీ గెలుపు కొరకు నిర్వహించిన బైక్ ర్యాలీ టిఆర్ఎస్ నాయకులు సమిష్టిగా కలిసి విజవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్ మాట్లాడుతూ ప్రజాసేవలో 20 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థానికుడైన రాగిడి లక్ష్మారెడ్డిని ఎన్నుకుంటే మల్కాజ్గిరి మరింత పురోభివృద్ధిని సాధిస్తుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లు ఇద్దరూ తోడై మరింత పురోభివృద్ధి చేస్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తాక్, శ్రీకాంత్ గౌడ్, జంగిర్ భాయ్, గంధం నాగేశ్వర్ రావు, తిప్పని సంపత్ రావు, నూరమ్, పవన్, చంద్ కుమార్, కుతుబ్ భాయ్, అబేది భాయ్, సిద్దిక్, రబ్బానీ, రిజవాన్, హనీఫ్, సిహెచ్ వెంకటేష్ మధు తదితరులు పాల్గొన్నారు.



# మన చీరాలదిమన కరణం



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చీరాల మండలం ఈపురుపాలెం పంచాయతీ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు రోడ్ షో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు మరియు బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నేరుగా ఇంటి వద్దకే అందేలా వాలంటీర్ వ్యవస్థ ద్వారా మరియు సంక్షేమ పథకాలు లబ్ధిదారుని ఖాతాలో జమ అయ్యేలా చేసిన ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని అన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ అందాల అన్న చీరాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్న మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అన్నారు. అలానే జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ప్రజలందరూ వారి అమూల్యమైన ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి మమ్మల్ని గెలిపించి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు బిట్రా శ్రీనివాసరావు, దామర్ల శ్రీకృష్ణ,గోలి ఆనందరావు, పాలపర్తి నాగేశ్వరరావు, గుద్దంటి సుధాకర్, డిఎస్ఆర్ హ్యాండ్లూమ్స్ అధినేత దామర్ల శివయ్య,బాల హ్యాండ్లూమ్స్ అధినేత బాల, ముట్టే ఆదిశేషులు, దేవరపల్లి కుమార్ బాబు, బిట్రా కోటేశ్వరరావు, పడవల వెంకటేశ్వర్లు,దేవరపల్లి రమేష్, పట్టన్ బాజి, అవ్వరు నాగేశ్వరరావు, ఏటి బాలాజీ, మెరవ రమణయ్య, గట్టు రామ్మోహన్ రావు, జంజనం వేణు, రామనాథం కేశవ,దావూద్ వల్లి, గొర్ల వెంకట్రావు, గుమ్మ నాగమల్లి, ఆకురాతి అది, వింజమూరి శ్రీను, గుర్రం సబ్బు, కాకుమాను రవి, గోలి శ్రీనివాసరావు, కొమ్మనబోయిన గవాస్కర్, జొన్నాదుల శ్రీను, తదితర నాయకులు, యువకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల మనిషి జహాంగీర్ ను గెలిపించండి



## సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : ప్రజల మనిషి జహాంగీర్ ను గెలిపించాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వైస్ యంపిపి నాగటి ఉపేందర్ ప్రజలను కోరారు. బోగారం,నిధానపల్లి గ్రామాల్లో ఉపాది కూలీల వద్ద సిపియం అభ్యర్థి యండి జహాంగీర్ గెలుపు కోరకు ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు సారధ్యం వహించి ప్రజల పక్షాన పార్లమెంటులో పోరాడేందుకు పోటీపడుతున్న జహంగీర్ ను ఉపాధి హామి కూలీలు ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు. పాలకులు అవలంభించే ప్రజా వ్యతిరేక పార్టీలకు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలకు గురికాకుండా నిస్వార్ధపరుడికి నిజాయితీగా ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు కూనూరు మల్లేష్,తెల్జూరి మల్లేష్,అప్పం సురేందర్,కూనూరు దాసు,తేల్జూరి మహేష్,కడారి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తరపున విచారణ చేస్తున్న వాలంటీర్



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో పాల్గొన్న వాలంటర్ రాజీనామా చేయకుండానే ప్రచారం చేస్తున్నారు బేస్తపాలెం సచివాలయం 28వార్డు వాలంటీర్ కె లక్ష్మి నారాయణ రాజీనామా చేయకుండానే పార్టీ ప్రచారం పాల్గొన్నారు.ఇంకా అనేక మంది ఉన్నారు.



# 28 వ వార్డ్ మరక సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమంచి ఎన్నికల ప్రచారం



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: చీరాల మున్సిపాలిటీ 28వ వార్డులో మరక సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆమంచి కృష్ణమోహన్ ఎన్నికల ప్రచార ప్రక్రియలో భాగంగా గడపగడపకు 28వ వార్డులో ఆమంచి కృష్ణమోహన్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మరక సురేష్ ఏర్పాటుచేసిన ఆత్మీయ సమావేశంలో ఆమంచి కృష్ణమోహన్ పాల్గొని అక్కడ ఉన్న ప్రజానీకం పార్టీ కార్యకర్తలు నాయకులు కు ఆమంచి కృష్ణమోహన్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలు నేను ఎంతో అభివృద్ధి చేశాను. 2019 నుండి 2024 వరకు చీరాలలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు. ఈసారి నన్ను గెలిపించండి చీరాలలో మరింత అభివృద్ధి చేపిస్తాను అని అన్నారు. మీ మద్దతు మాకు ఎప్పుడు ఉండాలని కోరుకుంటున్నాను. కీర్తిశేషులు మాజీ కౌన్సిలర్ మరక సుబ్బారావు తనయుడు మరక సురేష్ యాదవ్ మాట్లాడుతూ ఆమంచి కృష్ణమోహన్ చీరాల ను ఎంతో అభివృద్ధి చేశారు. ఈ సారి చీరాల ప్రజలు ఆమంచి కి మద్దత్తు తెలిపి భారీ మెజారిటీ తో గెలిపంచు కోవాలాని కోరారు. మన పార్టీ గుర్తు హస్తం గుర్తుకు ఓటు వేయాలని బ్యాలెట్ నెంబర్ 1 వ దానిపై నొక్కి మీ ఓటు హక్కును వినియోగించు కోవాలని మరక సురేష్ యాదవ్ కోరారు.

# జోరుగా బిజేపి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న: రాష్ట్ర నాయకులు బాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా రాష్ట్ర బిజెపి పార్టీ సీనియర్ నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం చేపట్టారు, మనోహరాబాద్ మండల పరిధిలోని కోనాయిపల్లి , దండుపల్లి, గ్రామాలలో బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఇంటింటికి వెళ్లి బిజెపి కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోది చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపికి ఎందుకు ఓటు వేయాలో వివరిస్తున్నారు, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఈ రెండు పార్టీలు కుటుంబ పార్టీలే ,మన కోసం మన దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్నది ఒక్క బిజేపీ పార్టీ అని పేర్కొన్నారు, దుబ్బాక ముద్దుబిడ్డ రఘునందన్ రావు మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున కచ్చితంగా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు, మనోహరాబాద్ మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి మంచి పట్టు ఉందని అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా ఓటర్లు కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు ఓటు వేసి మోసపోవద్దని పేర్కొన్నారు, కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్,రాజు , గ్రామ భాజపా నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# సంగారెడ్డిలో సిపిఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : మెదక్, జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో బైక్ ర్యాలీ శనివారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ బిజెపిని ఓడించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ గెలిస్తే అన్ని వర్గాలు సంతోషంగా ఉంటాయని చెప్పారు కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టడం జరిగింది అన్నారు నీలమ్మదును కాంగ్రెస్ అభ్యర్థి మెదక్ నుంచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం అభ్యర్థులు తెలిపారు.

# పార్లమెంట్ అభ్యర్థి వెంకటరాంరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ప్రజలు ఎలాంటి తప్పుడు ప్రచారాలు నమ్మకుండా బిఆర్ఎఫ్ పార్టీకి ఓటు వేసి విద్యావంతుడైన వెంకట్రాంరెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. సంగారెడ్డి లోని శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకట్రాంరెడ్డి గెలిస్తే. రూ . 100 కోట్ల నిధులతో సేవా కార్యక్రమాలు చేస్తారని తెలిపారు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఉచిత విద్య వైద్యం ప్రజలకు సేవ చేయాలని ఆలోచనతో ఆయన పార్లమెంటు మెదక్ నుండి బరిలో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్లోచేరిన సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్.

సంగారెడ్డి వాసు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ బంగుల విజయలక్ష్మి బిఆర్ఎస్ కు రాజీనామా చేసి డిసిసి అధ్యక్షురాలు నిర్మలారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆమెతోపాటు కౌన్సిలర్ సాయిల్ మాజీ కౌన్సిలర్లు బొంగుల రవి అమీర్బేకులు కూడా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు పార్టీలో చేరిన వారికి నిర్మాల రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు. చేరిన వారందరికీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదుకు మద్దతుగా ప్రచారం చేయాలని అలాగే గట్టిగా నిలబడి నీలమొదని గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పథకాలు బాగా ఉండడం వల్లనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి మారామని బొంగుల విజయలక్ష్మి తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు.



# ఓటుతో దేశ భవిష్యత్తును మార్చవచ్చు : మైనారిటీ రాష్ట్ర నాయకులు నజీరుద్దీన్



కూకట్ పల్లి మే 11 (వాస్తవ తెలంగాణ ) కూకట్ పల్లి మునిసిపల్ అల్విన్ కాలనీ లో శనివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ, నిరుద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు నజీరుద్దీన్ (నజీర్) అన్నారు. ఆల్విన్ కాలనీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓటుఅనే ఆయుధంతో దేశ భవిష్యత్తును మార్చవచ్చని, ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కని ఓటు కలిగి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవలే . ఈ నెల 13వ తేది సోమవారం రోజున తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ అమూల్యమైన ఓటును వినియోగించుకోవాలన్నారు. వరసగా వస్తున్న సెలవులను దృష్టిలో పెట్టుకొని విహారయాత్రలకు, ఇతర ప్రదేశాలకు వెళ్లరాదని, దేశ భవిష్యత్తును నిర్ణయించడంలో మనం వేసే ఓటే కీలకమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోల్చుకుంటే పట్టణ ప్రాంతాలలో చాలా తక్కువ ఓటింగ్ శాతం నమోదు అయ్యిందని, గ్రామీణ ప్రాంతాల ప్రజలకున్న చైతన్యం పట్టణ, నగర ప్రాంత ఓటర్లకు లేకపోవడం బాధాకరమని ఈ ఎన్నికలలో అలా జరగకుండా ఎన్నికల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

# పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ



నీల%శీ% మధును భారీ మెజార్టీతో గెలిపించాలి : మాజి సర్పంచ్ కావేరీ భగవాన్ రెడ్డి.

ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు: అబ్బూరి బలేష్.

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్న నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని తూప్రాన్ మండల మాజీ సర్పంచుల పురం అధ్యక్షుడు కావేరి భగవాన్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అబ్బూరి బాలేష్ అన్నారు , తూప్రాన్ మండలం నాగులపల్లీ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఉపాధి హామీ కూలీలతో, గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పాటు అయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అన్ని తూచా తప్పకుండా అమలు చేస్తారని అన్నారు ఇప్పటికే ఆర్టీసీ బస్సులు మహిళలకు ఉచిత ప్రయాణం 200 యూనిట్లకు విద్యుత్ మాఫీ చేశారని మిగతా ప్రకటించిన పథకాలు ఎన్నికల అనంతరం అమలు చేస్తారని అన్నారు 2 లక్షల రుణమాఫీ, నాలుగు వేల వృద్ధాప్య పింఛను గృహలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 2500 గౌరవ భృతి మరీ ఇతర పథకాలను ఎన్నికల అనంతరం అమలు చేస్తారని అన్నారు పేదవారు ఇల్లు స్థలంలో ఇల్లు నిర్మించుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇస్తారని వారు నిర్మించుకోవచ్చని తాలూకాకు 3500 ఇండ్లు ఇప్పటికే మంజూరు చేశారని అన్నారు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు తూప్రాన్ మండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు నాగులపల్లి మాజీ సర్పంచ్ కావేరీ భగవాన్ రెడ్డి , ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అబ్బూరి బాలేష్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్ధ పాలనతోనే రైతన్నలకు కష్టాలు.



ఇంటి %శీ%టి ప్రచారం నిర్వహించిన: శివగౌని శ్రీనివాస్ గౌడ్

మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :- పేద ప్రజలకు నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి మెదక్ ఎంపీగా అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని లింగారెడ్డి పేట శివ గౌని శ్రీనివాస్ గౌడ్ ఓటర్లను కోరారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డి పేట గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా లింగారెడ్డి పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.సందర్భంగా శివ గౌని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.బిఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని, నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తు కు అండగా వెంకట్రాంరెడ్డి అండగా ఉంటారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ ఆయాం లో 11 సంవత్సరాలు కలెక్టర్ గా పనిచేసిన అనుభవన వెంకటరామిరెడ్డి ఉందని ఉన్నత పదని వదులుకొని పేదలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు.అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివగౌని శ్రీనివాస్ గౌడ్ , నరేష్ గౌడ్, వర్గంటి విఠల్, అల్లిపూర్ రాజు , కనుకుంట రమేష్ , గ్రామ నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికలో బిఆర్ఎస్ విజయం ఖాయం




**కిష్టాపూర్ లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కౌన్సిలర్ తుడుం గణేష్**

మేడ్చల్ వాస్తవ తెలంగాణ :పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మల్కాజ్గిరి లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమని మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డు కౌన్సిలర్ తుడు గణేష్ బీమా వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఎక్కడ చూసినా, ఎవరి నోట విన్న బిఆర్ఎస్ పార్టీయే వినిపిస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ సారథ్యంలో పల్లెలు, పట్టణాలు అభివృద్ధి చెందాయని అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీల పేరు చెప్పి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీలం మధు గెలుపు కోసం చిట్కుల మహిపాల్ రెడ్డి ముమ్మర ఇంటింటి ప్రచారం




మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నీలం మధు ముదిరాజ్ కు మద్దతుగా మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాజీ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి మనోహరాబాద్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారంలో అందరికంటే ముందుగా ప్రచారంలో నిర్వహిస్తు దూసుకెళ్తున్నారు, ఈ సందర్భంగా చిటుకుల మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకుష్ట బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు, రాజీ ఆరోగ్య శ్రీ పథకం, మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగడనికి వడ్డీ లేని డ్వాక్రా రుణాలు అందిస్తున్నారని మహిళలకు వివరిస్తూ ఎన్నికల అనంతరం రైతులకు ఆగస్టు 15 న చెప్పిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ తో పాటు ఆసరా పింఛన్ల పెంపు, ప్రతి మహిళలకు 2500 నగదు అందజేయడానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని మహిళలకు రైతులకు, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వారికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ సీఎం రేవంత్ రెడ్డికి , మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించుకొని జిల్లాను మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోయే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును ఈనెల 13వ తేదీన జరగనున్న మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజుకు బిడ్డని ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరును ను ఓటు అభ్యర్థించారు , ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, గ్రామ నాయకులు , యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా: ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు కలెక్టర్.



సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : ఉద్యోగులు ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు పిఓలు, ఏపీవోలు, ఓపివోలు వారికి కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈనెల 12 ఉదయం 9 గంటలకు చేరుకోవాలని చెప్పారు రిజర్వ్ పోలింగ్ సిబ్బంది కూడా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు రావాలని తెలిపారు. ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన రానివారికి కఠినమైన చర్యలు ఉంటాయని ఆమె సూచించారు.

# కారు జోరుకు మద్దతు ఇవ్వండి, రాగిడి లక్ష్మారెడ్డి నీ ఎంపి గా గెలిపించండి ప్రచారంలో నాయకులు.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, ప్రతీ, కాలనీ, ఇంటికీ,గడగడపకు విస్తృత ప్రచారం లో ముందున్నమని పార్టీ అధ్యక్షుడు, కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ తెలిపారు.తెలంగాణ హైద్రాబాద్ లో చేసినా అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీ నీ గెలిపిస్తాయని,మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ లో స్థానిక అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నిత్యం ప్రజల మనిషిగా, చేసినా సేవా కార్యక్రమాలు లక్ష్మారెడ్డి నీ గెలుపిస్తాయని నాయకులు తెలిపారు. ప్రచారంలో కౌన్సులర్లు ,అధ్యక్షులు తేళ్ల శ్రీధర్,కార్యదర్శి, నిమ్మల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, జగన్మోహన్ రెడ్డి , గూడూరు ఆంజనేయులు గౌడ్, అన్నాంరాజు శ్రీనివాస్, చిన్నంరాజు సాయినాథ్ గౌడ్,కిస్టాన్నగరి లింగం, సంపత్ కుమార్,రాజు,రఘు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించండి... ప్రతి కాలనీ, ఇంటికి, విస్తృత ప్రచారం.



అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి 16వ వార్డు గౌరీ ఎంక్లేవ్ కాలనీ వాసులతో సమావేశం అయ్యారు. 13వ తారీకు జరగబోయే మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాసరెడ్డి కోరారు. మన ప్రభుత్వం తరుపున ప్రతి పని లో ముందుండి కాలనీ వాసులకూ అందుబాటులో ఉంటమని ముప్పు శ్రీనివాస్ రెడ్డి కాలనీ వాసులకూ హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ 16వ వార్డ్ కంటెస్టెడ్ కౌన్సిలర్ పాండు నాయక్ మరియు గౌరీ ఎన్క్లేవ్ కాలనీవాసులు ,పాల్గొన్నారు.నాగారం లో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రతి కాలనీ లలో ప్రతి ఇంటి కీ ప్రచారంలో భాగంగా పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు మల్కాజ్ గిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి నీ గెలిపించాలని ప్రచారంలో కోరారు.




## సంగారెడ్డి: 20 మంది ఉద్యోగుల సస్పెండ్

ఎన్నికల శిక్షణకు హాజరుకా నీ 20 మంది ఉద్యోగులను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి శనివారం తెలిపారు. వీరికి గతంలో నోటీసులు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో సస్పెండ్ చేసినట్లు చెప్పారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఇప్పటివరకు 35 మంది ఉద్యోగులు సస్పెండ్ అయ్యారని ఆమె తెలిపారు. ఇకనుంచి ఎవరి ఉద్యోగం వారు సక్రమంగా చేసుకోవాలని లేనిచో సస్పెండ్ చేయబడుతుందని ఆమె ఎన్నికల సిబ్బందికి ఇతవు పలికారు.

## కాడ్లూ ర్ గ్రామంలో జోరుగా ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగ దూసుకుపోతున్న ప్రచారం**

జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కా ర్ భారీ మెజారిటీతో విజయం సాధిస్తాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు దీమా వ్యక్తం చేశారు వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆందోల్ నియోజకవర్గం టెక్మాల్ మండల పరిధిలోని కాడ్ల ర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సురేష్ శేట్కా ర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అద్భుతమైన పథకాలు తీసుకొచ్చిందని ఒక్కొక్క పథకాలు అమలు చేస్తున్నారని ఇప్పటికే ఐదు పథకాలు అమలు చేశారని ఆగస్టు 15 వరకు రైతు రుణమాఫీ. మాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు మహిళలకు ఫ్రీ బస్సు ఎంతో మేలు జరుగుతుందని అలాగే 200 యూనిట్ కరెంటు వాడుకుంటున్నామని ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇబ్రహీంపూర్ లో బి ఆర్ ఎస్ బిజెపికి భారీ షాక్, కాంగ్రెస్ పార్టీలో చేరికలు





చేగుంట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్ : మెదక్ జిల్లా చేగుంట మండల ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బిజెపి నుండి వీడి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఇట్టి కార్యక్రమంలో, మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ ,కొండాపూర్ అంజిరెడ్డి ,సంద్రు శ్రీకాంత్, సాబీర్ ,అధ్యక్షుడు బి స్వామి ,అధ్యక్షుడు డి పోచయ్య, గడిల రాజు డి బిక్షపతి ఎం గణేష్ ,మరియు చేరికలు వార్డ్ నెంబర్లు మఠం శ్రీశైలం ఎర్ర గొల్ల కనకరాజు ఎక్కడి వెంకటి మరియు యాదవ సంఘం అధ్యక్షులు మఠం నాగరాజ్ డైరెక్టర్లు మఠం కుమార్ ఎర్ర గొల్ల యాదగిరి ,దొర గొల్ల పరశురాం నెల్లూరు కనకయ్య ,మఠం మల్లయ్య మన్నె నర్సింలు మన్నే మల్లేశం దొరగొల్ల ఎల్లం మఠం నాగరాజు మటన్ చిన్నల మల్లేశం మఠం ఎల్లం నెల్లూరు, కనకయ్య ఎర్ర బిక్షపతి ,నాగరాజు స్వామి ఐ ఎల్ ఎమ్ ఐలయ్య భూమయ్య ఎర్రగుళ్ల నర్సింలు ,బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటువేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి.



మనోహరాబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :- పేద ప్రజలకు నిరుద్యోగ యువత శిక్షణ ఉద్యోగం కల్పించడానికి మెదక్ ఎంపీగా అభ్యర్థిగా బి ఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని పర్కిబండ తాజా మాజీ సర్పంచ్ పూల అర్జున్,మాజీ జడ్పీటీసీ నారాయణ గౌడ్ ఓటర్లను కోరారు. మనోహరాబాద్ మండలం పర్కిబండ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనుల వద్ద ప్రచారం నిర్వహించారు.సందర్భంగా కూలీలతో మాట్లాడి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.బిఆర్ఎస్ ను గెలిపిస్తే ప్రతి మండలానికి ఒక ఫంక్షన్ హాల్ నిర్మించి ఉచితంగా పెండ్లిలకు ఇస్తామని, నిరుద్యోగ యువతకు వెంకట్రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఇప్పించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని మీ బిడ్డల భవిష్యత్తు కు అండగా వెంకట్రాంరెడ్డి అండగా ఉంటారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ ఆయాం లో 11 సంవత్సరాలు కలెక్టర్ గా పనిచేసిన అనుభవన వెంకటరామిరెడ్డి ఉందని ఉన్నత పదని వదులుకొని పేదలకు సేవ చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు.అభివృద్ధి పనులను చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు మల్లేష్, నాగేష్,కొమురెల్లి,కిష్టయ్య,రవి శంకర్,మురళి,నరహరి,నవీన్ ప్రజలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అసమర్ధత పాలనతోనే కరువు



**పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలి: మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి**

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్: కాంగ్రెస్ అసమర్ధత పాలన వల్లనే తెలంగాణలో కరువు వచ్చింది అని తూప్రాన్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి అన్నారు, శనివారం ఇమాంపూర్ గ్రామంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కి వేయాలని కోరుతూ ప్రజలని అన్నారు, ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బాబు రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ప్రజల నుంచి టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ చేసిన అభివృద్ధి కి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని కెసిఆర్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలు, పట్టణాలు, చెరువులు నిండుగా ఉండడంతో పంటలతో రాష్ట్రం సస్యశ్యామలముగా ఉండేదని , కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇపుడు చెరువులన్నీ నీళ్లు లేక ఎండిపోతున్నాయని అన్నారు, పంటలకు నీళ్లు లేవు , పండిన పంటలు కొనే పరిస్థితి లేదు అని కలలో కేసీఆర్ కు మంచి ఆదరణ ఉందని అన్నారు, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓట్లు వేసిన పాపానికి ప్రజలు నేడు మోసపోయి బాధపడుతున్నారని అన్నారు, గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా బీఆర్ఎస్ కు విశేష స్పందన లభిస్తుందని , అబద్దాల కాంగ్రెస్ పునాదులపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డికి కర్రువార్చి వాత పెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాబుల్ రెడ్డి , మాజీ సర్పంచ్ గుర్రం ఎల్లం , బక్క స్వామి గౌడ్ , అల్లాడి ఎల్లయ్య , జనార్దన్, కృష్ణ, అల్లాడి స్వామి, ఎస్ స్వామి, నర్సింగరావు, సత్యనారాయణ, రమేష్ యాదవ్, గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి కలిసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ,15వ వార్డు కౌన్సిలర్ జంగా హరికృష్ణ యాదవ్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా శనివారం జిల్లా నాయకులు గౌడవెల్లి బాల్ రెడ్డి,కౌన్సిలర్ మధుకర్,సమన్వయ కమిటీ సభ్యులు భూషణం, కృష్ణారెడ్డి, సయ్యద్ అఖిల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారికి హరివర్ధన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మల్కాజ్ గిరి పార్లమెంటు అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు.

# మానూర్ లో సురేష్ షెట్కార్ గెలుపు ముమ్మర ప్రచారం



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : %జ%జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా మానూర్ మండల పరిధిలోని మానూర్ గ్రామంలో శనివారం నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ షెట్కార్ గెలుపు కోరుతూ వాడవాడలా లో గడపగడపకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానూర్ మండల మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు ఇవ్వడం జరిగిందన్నారు.రైతులందరికీ ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని ,మానూర్ గ్రామంలో భారీ మెజార్టీవ్వాలని వారు కోరారు . ఈ కార్యక్రమంలో మానూర్ మండల మాజీ ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షుడు రవీందర్,మాజీ సర్పంచ్ సాయిలు మాజీ సర్పంచ్ అంజనా, సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి,హన్మ గౌండ నారాయణ రెడ్డి శ్రీకాంత్ సాయిలు మల్లేష్ రాజు కిరణ్ చింతు వెంకటేష్ సంజీవులు జె విట్టల్ జె తుకారాం, రాములు స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం



ఖేఢ్ లో బైక్ ర్యాలీలో పాల్గొన్న ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం శనివారం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం బైక్ ర్యాలీలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి పాల్గొని జెండా ఊపి బైక్ ర్యాలీ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. ఖేఢ్ నియోజకవర్గం నుండి మన ముద్దుబిడ్డ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాకేష్ షెట్కార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, స్థానిక వివిధ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘురాం రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మాజీ కేంద్ర మంత్రివర్యులు మరియు రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి గారు పిలుపునిస్తూ రామ సాయం రఘురాం రెడ్డి గారిని. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలను మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను రేణుక చౌదరి గారి అభిమానులను ఇవాళ ప్రచారం ముగుస్తున్న సందర్భంగా ఎలక్షన్ అయిపోయే వరకు బూతుల దగ్గర మరియు పోల్ మేనేజ్మెంట్ లో అందరి కంటే ముందు ఉండి ఎలక్షన్ అయిపోయే వరకు శ్రమించాలని దిశా నిర్దేశం చేశారని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పార్లమెంట్ ఇంచార్జ్ పసుపులేటి వీరబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

# దశదినకర్మ లో పాల్గొన్న రఘురామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రాయల నాగేశ్వరరావు



కూసుమంచి ఖమ్మం వాస్తవ తెలంగాణ :నెల్లూరి లక్ష్మయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి గారు,రాఘురాం రెడ్డి గారు,రాయల నాగేశ్వరరావు ది.11.05.2024 ఖమ్మం పట్టణంలోని దోరేపల్లి %రూ/జ% ఫంక్షన్ హాల్ నందు నెల్లూరి లక్ష్మయ్య గారి దశ దిన కర్మ కార్యక్రమంలో మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి గారు, ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డి గారి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు పాల్గొని, వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

# వారాంతపు సందులో క్యారీ బ్యాగులతో ప్రచారం



కూసుమంచి వాస్తవ తెలంగాణ : పిండిప్రోలు వారాంతపు సంతలో చేతి గుర్తు ప్లాస్టిక్ రహిత క్యారీ బ్యాగులతో వినూత్న ప్రచారం తిరుమలాయపాలెం మే 11 (న్యూస్ ) : ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మండల పరిధిలోని పిండిప్రోలు లో రామ సహాయం మాధవి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో తయారు చేయించిన రెండువేల ప్లాస్టిక్ రైత చేతి సంచులను వారాంతపు సంతలో ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గుర్తు అయిన బ్యాలెట్ పేపర్ లో మూడవ నెంబర్ చేతి గుర్తుపై అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని కూరగాయలు కొనుగోలు కోసం సంతకు వచ్చిన ప్రజలకు పంపిణీ చేసి వినూత్నంగా ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నీరుడు లాజరస్ కాంగ్రెస్ నాయకులు షేక్ నిజాం చామకూరి శ్రీనివాస్ రామన రామనబోయిన వెంకటేశ్వర్లు పూజ కిషోర్ గోపోజి రఘు మెట్టు రవి దామల్ల సామేలు ధరావత్ వీరన్న ధరావత్ నాణ్య గుగులోత్ తావూరియా తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిదిలోని సత్తి రెడ్డి నగర్,సత్య రాఘవేంద్ర కాలని ఏరియాలలో పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మద్దతుగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బి సి సంఘము అధ్యక్షురాలు ప్రసన్న,మాదవి మహేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, సత్యమూర్తి,బికే శ్రీనివాస్, బాబు, సత్యనారాయణసత్యనారాయణ, గద్వాల్ జ్యోతి,పద్మా, జలెందర్ రెడ్డి,వెంకు,బ్రమ్మ చారి,బ్రమ్మయ్య,శివ కుమార్,కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు

# మతతత్వ శక్తులను ఓడిద్దాం లౌకిక శక్తులను గెలిపిద్దాం ఖమ్మం




వాస్తవ తెలంగాణ: భారత రాజ్యాంగం పరిరక్షించబడాలంటే దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మోడీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం ( %జజూ%) సంస్థ ప్రతినిధులు డా.గోపీనాథ్,డా.వై.రవీంద్రనాథ్, రవిమారుత్ ,స్పర్శ భాస్కర్ లు అన్నారు. ప్రస్తుత ఎన్నికలలో నియంతృత్వ, మతతత్వ శక్తులను ఓడించి రాజ్యాంగ రక్షణ కు పాటుపడే లౌకిక శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. ఈ చారిత్రక కర్తవ్యం నేడు అందరి మీద ఉందని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలకిచ్చిన 15 లక్షల రూపాయల నగదు జమ , రెండు కోట్ల ఉద్యోగాల కల్పన , రైతుల ఆదాయం రెట్టింపు వంటి ప్రజా సమస్యలను బీజేపీ ప్రభుత్వం పరిష్కరించలేదని తెలిపారు. రైతులు , కార్మికులు , ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తే పాశవికంగా బీజేపీ ప్రభుత్వం అణిచి వేసిందని వారు అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యాపారవేత్తలకే అమ్మారని , తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల లోనే 105 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలను రుణగ్రాస్తులుగా మార్చారని తెలిపారు. ఈ ప్రభుత్వం తిరిగి ఎన్నిక అయితే ప్రజలను మతాల పేరు , మీద కులాల పేరు మీద విభజించి విద్వేషాలు నింపి అశాంతికి గురి చేస్తుందని అన్నారు. బీజేపీ విధానాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారి పైన ఉపా లాంటి నియంతృత్వ చట్టాలను ప్రయోగిస్తున్నారని, ప్రతిపక్ష నాయకులు , ప్రజాస్వామికవాదులను జైళ్ళకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా , స్టాన్ స్వామి ,ప్రభీర్ పురా?యస్థ లాంటి దేశం గర్వించదగిన మేధావులను సైతం బీజేపీ ప్రభుత్వం జైళ్లలో నిర్భందించడం దారుణమని అన్నారు. ఈ పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక భావనలపైన తీవ్రమైన దాడి చేసిందని, రాజ్యాంగ స్వరూపాన్నే మార్చే సాహసం చేసిందని వాపోయారు.అందుకే రాజ్యాంగ రక్షణకు పాటు పడే లౌకిక ప్రజాస్వామిక శక్తులను , పార్టీలను ఈ ఎన్నికలలో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే బీజేపీ పార్టీని , దానికి సహకరించే ఇతర పార్టీలను ఈ ఎన్నికలలో ఓడించాలని వారు కోరారు. ఇదే సందర్భంలో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని , రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం చిర్రా రవి , దేవిరెడ్డి విజయ్ , బండారు రమేష్ లు పాల్గొన్నారు.

# మీలో ఒకడిని మీ వాడిని



## ప్రజలతో మమేకమవుతూ రఘురాం రెడ్డి ప్రచారం

ఖమ్మం: నిత్యం ప్రజలను కలుస్తూ. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ. ఓపికగా వారి మాటలు వింటూ. జనంతో మమేకమవుతూ కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తనదైన శైలిలో ఆకట్టుకుంటున్నారు. శనివారం ఉదయం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ రోడ్ న%శీ%బర్ 10 లోని శ్రీదేవి గ్రానైట్స్ అధినేత నల్లమోతు వెంకట్ బాబు నివాసానికి వెళ్లారు. అక్కడ స్థానికులతో సమావేశమై.. మాట్లాడి అందరితో కలిసి అల్పాహారం స్వీకరించారు. ప్రజాసేవ చేసుకుంటానని, మీలో ఒకడిగా ఉంటానని.ఒక్క అవకాశం ఇవ్వాలని విన్నవించారు. అనంతరం నిర్వాహకులు నల్లమోతు వెంకట్ బాబుకు ధన్యవాదాలు తెలిపి. అన్నదాతా సుఖీభవ అంటూ వేరే కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఎంత ఎదిగినా భలే ఒదిగి ఉంటారు అని రఘురాం రెడ్డిని స్థానికులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, సీపీఐ నాయకులు పోకాలపాటి వెంకటేశ్వర్లు, దండా పుల్లయ్య, బంక్ అసోసియేషన్ బాధ్యులు మోతుకూరి గోపాలరావు, నాయకులు నల్లమోతు సురేష్, తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ పూలే సేవ సమితి జహీరాబాద్ డివిజన్ మహిళ విభాగ అధ్యక్షురాలిగా దోసపల్లి యాదమ్మ



మహిళ,ప్రజల,విద్యార్థుల, రైతుల సమస్యల పైన డివిజన్ స్థాయిలో పూర్తి స్థాయిలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి అంబెడ్కర్ పూలె సేవా సమితి అధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు కృష్ణ

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో రాష్ట్ర శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరి లు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అంబేడ్కర్ పూలే సేవా సమితి జహీరాబాద్ డివిజన్ మహిళ విభాగ అధ్యక్షురాలిగా దోసపల్లి యాదమ్మ ను నియమిస్తూ పత్రికా ప్రకటన తెలపడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైండ్ల క్రిష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జహీరాబాద్ డివిజన్ తో పాటు ప్రతి గ్రామాల్లో లోని విద్య, వైద్యం, ఆరోగ్యం, న్యాయం, రెవెన్యూ , రైతు,మహిళ సమస్యలపైన స్పందించి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని , విద్యార్థులకు ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. నూతనంగా నియమకమైన అంబెడ్కర్ పూలే సేవ సమితి మాట్లాడుతూ.. అంబేడ్కర్ పూలే సేవా సమితి జహీరాబాద్ డివిజన్ మహిళ విభాగ అధ్యక్షురాలు

దోసపల్లీ యాదమ్మ నాకు ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షులకు, ప్రధాన కార్యదర్శి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో మహిళ, ప్రజల,రైతుల, విద్యార్థుల, రెవెన్యూ, సమస్యల పైన పోరాడుతు నా వంతు కర్తవ్యంగా, బాధ్యతాయుతంగా, అంబెడ్కర్ పూలే సేవా సమితి యొక్క నియమాలను ఎల్లప్పుడూ నడుచుకుంటానని , నడుచుకొని సేవా దృక్పథంతో ముందుకు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# జక్కిన బోయిన శ్రీదేవి కి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి : మల్కాజిగిరి నియోజకవర్గం,నేరెడ్మేట్ దీన్ దయాల్ నగర్ లోని పాషా కాలేజ్ అఫ్ ఎడ్యుకేషన్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న జక్కిన బోయిన శ్రీదేవీ ఉస్మానియా విశ్వావిద్యాలం ప్రొఫెసర్ డాక్టర్ రామకృష్ణ పర్యవేక్షణలో ఏ స్టడీ ఆన్ ది ఇంపాక్ట్ ఆన్ డిజిటల్ స్టోరీ టెల్లింగ్ ఆన్ అకాడమిక్ అచ్చివ్మెంట్ ఇన్ బయోలాజికల్ సైన్స్ అమోంగ్ సెకండరీ స్కూల్ స్టూడెంట్స్ పై అధ్యయనం చేసినందుకు డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ లో 15 సంవత్సరాల అనుభవం తనకు డాక్యులేట్ రావడానికి ఉపయోగ పడిందని తన అధ్యయనంకి సహకరించిన తన కుటుంబ సభ్యలకు, స్నేహితులకు, ముఖ్యముగా పాషా కాలేజీ చైర్మన్ అస్సదుల్ల పాషాకి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.

# ఎంపీగా బాజిరెడ్డి గోవర్ధన్ ని భారీ మెజారిటీతో గెలిపించండి



మీరా శ్రావణ్ ఆధ్వర్యంలో 30 వార్డులో గడపగడపకు ప్రచారం

ఆర్మూర్ మే 11 వాస్తవ తెలంగాణ న్యూస్ : ఆర్మూర్ పట్టణంలోని 30 వార్డులో మాజీ ఎమ్మెల్యే జీవనన్న ఆదేశాల మేరకు ఆర్మూర్ టిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి సూచనల మేరకు మీరా శ్రావణ్ ఆధ్వర్యంలో 30 వార్డులోని గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగింది ప్రతి గడపకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పనులను మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి పనులను వారికి వివరిస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది, మీర శ్రావణ్ మాట్లాడుతూ గడపగడపకు నిర్వహించిన ప్రచారం విశేష స్పందన లభించిందని, ఏ ఇంటికి వెళ్లిన మాకు ముందున్న బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని ఇప్పుడున్న ప్రభుత్వం 100 రోజుల్లో చేస్తానన్న పనులు చేయలేదని, కరెంటు సమస్యలు చాలా ఉన్నాయని 30 వార్డు ప్రజలు వాపోయారని తెలియజేశారు, అలాగే ఇప్పుడున్న ఎంపీ ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని కారు గుర్తుకు ఓటేసి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాజిరెడ్డి గోవర్దన్ ని ఎంపీగా గెలిపిస్తే మన నిజమాబాద్ పార్లమెంట్ చాలా అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో 30వార్డు యూత్ అధ్యక్షులు మాక్లూర్ రాజు, కళ్యాణ్, లోక గంగారెడ్డి, సందీప్, విపుల్, ప్రసాద్,రబ్బిట్,శ్యామ్,అభి, రఘు, తదితరులు పాల్గొన్నారు

# చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతోనే భువనగిరి అభివృద్ధి



**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోదాసు శ్రీమన్నారాయణ**

రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలో శనివారం పత్రికా విలేకరుల సమావేశంలో మాజీ టెలికం బోర్డు మెంబర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోదాసు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు అని మన భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పార్లమెంటుకు పంపించాలని. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు ప్రజలకు సంపూర్ణంగా అందుతాయని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ముందుకెళుతుందని ప్రతి ఒక్కరు ఆ దిశగా ఆలోచన చేసి ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ కి పట్టం కట్టాలని ఈ సందర్భంగా అన్నారు.

# నిదాన పల్లి లో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని నిదాన పల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కొండ శేఖర్ గౌడ్ , గుత్తా నర్సింహారెడ్డి ,మందడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉ పాధిహామీకూలీలవద్దప్రచారంనిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్కల మొగులయ్య, చల్ల భిక్షం యాదవ్, కొండ మల్లేశం, కొండ శ్రీనివాస్ గౌడ్, నారపాక అశోక్, రాచకొండ యాదగిరి,కడారి మల్లేశం, వర్కల రవీందర్, పబ్బతి ఆంజనేయులు, కోణతం నాగభూషణం, బొడ్డుపల్లి లింగస్వామి, తోటకూర ఐలయ్య, వర్కల శీను, చల్ల శ్రీశైలం, నారపాక లక్ష్మణ్,హగు మల్లయ్య, వంగల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కురుమ యాదవులు రఘురాం రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి



ఖమ్మం వాస్తవ తెలంగాణ : జిల్లాకురుమ యాదవుల సమగ్ర అభివృద్ధికి రామ సహాయం రఘురాం రెడ్డి గెలుపు కొరకు కృషి చేయాలి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మ రోశయ్య, సిపిఐ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, సిపిఎం తుషాకుల లింగయ్య హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి ఖమ్మం జిల్లా కురుమ యాదవ సమగ్రాభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మనందరి ఆపద్బాంధవుడు పొంగులేటి శీనన్న వియ్యంకుడు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ని హస్తం గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని డిసిసిబి డైరెక్టర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు ఈరోజు పొంగులేటి క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మల్లి బాబు యాదవ్ అధ్యక్షతన రఘురాం రెడ్డి గెలుపు కొరకు నిర్వహించిన ఖమ్మం జిల్లా యాదవ సంఘం సమావేశంలో జిల్లా నలుమూలల నుండి కురుమ యాదవ సంఘం ప్రతినిధులు, గుమ్మ రోశయ్య, వామపక్షాల ప్రతినిధులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు తుషాకుల లింగయ్య, గూదె భద్రయ్య, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కురుమ యాదవుల్ని గుర్తించిదని,గొర్రెల సంఘాలుగా ఏర్పాటు చేసి, ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక సిబ్బంది తో కేంద్రం నుండి ఎన్సీడీసీ నిధులను తెప్పించి అన్ని బిసి కులాల కంటే ప్రత్యేక గుర్తింపును కాంగ్రెస్ పార్టీ కల్పించిందని, ఇతర బీసీ కులాల వృత్తులే కాకుండా ఉచిత విద్యుత్ తో వ్యవసాయం, రైతు రుణమాఫీ, 60 సంవత్సరం ప్రతి ఒక్కరికి పెన్షన్, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వైద్యపరంగా 108 ఆరోగ్యశ్రీ, భూముల రేట్లు పెరిగి రియల్ ఎస్టేట్ లాంటి అన్ని రంగాలుకాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి జరిగాయని, వివరించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కురుమ యాదవులను నమ్మించి డీడీలు కట్టించుకుని నమ్మకద్రోహంతో మోసం చేసిందని, బిసి బంధు ద్వారా బీసీలను దళిత బందు ద్వారా దళితులను ఇప్పటివరకు హామీలుఇవ్వడం తప్ప బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని తెలంగాణ వచ్చినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కుటుంబ పాలనతో దోచుకుని అప్పుల తెలంగాణగా కెసిఆర్ చేశారని విమర్శించారు. ఇకపోతే మనందరి దైవమైన శ్రీరాముడి పేరు చెప్పుకొని, హిందూ మతాన్ని అడ్డుపెట్టుకుని ప్రపంచంలోనే అతిపెద్ద లౌకిక రాజ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడే మన భారతదేశాన్ని ముక్కలు చెక్కలుగా, చేసి, రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న బిజెపి ప్రభుత్వం హయాంలో దేశ సంపదను కొంతమంది స్వార్థం కోసం వారి చేతిలో పెట్టి, ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గ్యాస్ డీజిల్ పెట్రోల్, ప్రజల నిత్యవసర వస్తువులు లాంటి వాటికి ధరలు పెంచడం జరిగిందని, జీఎస్టీ పేరుతో అధిక పన్నులు వసూలు చేయడం జరిగిందని ఎలాంటి అభివృద్ధి జరగలేదని, బిజెపి బి ఆర్ ఎస్ రెండు ఒకటేనని విమర్శించారు, గతంలో రాజకీయంగా ఎన్ని అభిప్రాయ బేధాలు ఉన్నా దేశం అభివృద్ధికోసం కాంగ్రెస్ కమ్యూనిస్టులు కృషి చేశారని ఆనాటి రోజులు మళ్లీ రావాలంటే కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించడానికి మనమంతా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పుచ్చకాయల కృష్ణ,ఎనుముల రాము,మూడు ముంతల గంగరాజు, చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కాసు మల్లేష్ మంద నాగేశ్వరరావు మల్లాది గోపి, పల్లెబోయిన శ్రీనివాస్ వాకదాని కన్నయ్య, , దుబాకుల వెంకటేశ్వర్లు,సత్తి వెంకన్న, కాలసాని నర్సింహారావు,బాతుల సుధాకర్,భరిగల ఉపేందర్,దొడ్డి సాంబయ్య, జోనబోయిన పాపయ్య,వెన్నవెల్లి వీరయ్య, వెన్నవెల్లి రాములు,ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ రాసిన ఎస్సీ ఎస్టీ బిసి రిజర్వేషన్లు కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి



కాంగ్రెస్ జిల్లా నాయకులు దేవదాస్ పిలుపు

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పీసీసీ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే సురేష్ కుమార్ షేట్కార్ ను ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు దేవదాస్ నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులకు అభిమానులకు మహిళలకు యువకులకు విద్యావంతులకు మేధావులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులకు ఆయన విజ్ఞప్తి చేశారు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీకి గెలిపించాలని ఆయన పేర్కొన్నారు రెండుసార్లు ఎంపీ గా బిబి పటేల్ టిఆర్ఎస్ నుండి బీజేపీ చేరి బీజేపీ తరపున పోటీ చేస్తున్నారని ఇలాంటి అభివృద్ధి చేయకుండా వ్యాపారాలకు బిజినెస్ కోసం రాజకీయాల్లో వచ్చి పోటీ చేయడం జరుగుతుందని అందుకోసం బిజెపి పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అప్పుడే మన రాజ్యాంగాన్ని కాపాడుకొనేందుకు అవకాశం ఉంటుందని ఈ విషయంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువకులు విద్యావంతులు ఆలోచన చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు సురేష్ కుమార్ షేట్కార్ గతంలో ఎంపీగా గెలిచి సంగారెడ్డి టు అకోల నాందేడ్ వరకుఫోర్ లైన్ రోడ్డు మంజూరి చేయించిన ఘనత ఆయనకు దక్కిందన్నారు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పేద విద్యార్థుల కోసం మాడల్ పాఠశాలలు మంజూరు చేసి పేద విద్యార్థులకు ఆదుకున్నారని ఆయన పేర్కొన్నారు దీంతోపాటు ఎల్లారెడ్డి నారాయణఖేడ్ పాలిటికల్ కళాశాల అదేవిధంగా నారాయణఖేడ్లో మోడల్ డిగ్రీ కళాశాల మంజూరు చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివేందుకు ఆదుకున్నారని ఆయన పేర్కొన్నారు పేద విద్యార్థుల కోసం కృషి చేసిన మన జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ముద్దుబిడ్డ సురేష్ షేట్కార్ కు అఖండ మెజార్టీతో ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలోని కాంగ్రెస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సోదరులు ఓట్లు వేసి గెలిపించి మన భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు మతం పేరుతో కులం పేరుతో ఓట్లు అడిగి గెలిచిన అనంతరం వారి వ్యాపారం కోసం లాభాల కోసం పనిచేసుకొని నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు భారత ప్రధాన మంత్రిగా రాహుల్ గాంధీ వచ్చే ఎన్నికల్లో పార్లమెంటు సీట్లు అధిక మెజార్టీ సాధించి కాబోతున్నారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ ప్రధాని అయితే దళితులకు రక్షణ ఉంటుంది రిజర్వేషన్ రద్దు చేయకుండా కాపాడతారని ఇతర పార్టీలు గెలిస్తే రాజ్యాంగానికి కలుగుతుందని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రమంతట ప్రచారం చేసిందని అందుకోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని రాహుల్ గాంధీ ప్రధాని చేసేందుకు ప్రతి ఒక్క దళితుడు విద్యవంతులు మారుమూల గ్రామాల్లో ప్రజలతో ఓట్లు వేయించి గెలుపు కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఇప్పటికీ జైరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ సెట్ కార్ గెలుపు ఖాయమైంది మెజార్టీ లెక్కలేస్తున్నదని కాంగ్రెస్ నాయకులు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఎన్ని గుతంత్రాలు కుట్రలు చేసిన బిజెపి నాయకులకు తగిన గుణపాఠం తప్పదని ఆయన పేర్కొన్నారు మచ్చలేని నాయకుడు మనసున్న మారాజు గా పేరుపొందిన మాజీ ఎంపీ సురేష్ కుమార్ ప్రతి ఒక్కరికి పలకరించి పార్టీలో కచ్చితంగా పనిచేసే నాయకుడిగా పేరు సంపాదించిన వ్యక్తి అందుకోసం ప్రతి ఒక్కరు సురేష్ కుమార్ సెట్ కార్ ను గెలిపించాలని ముందుకు వస్తున్నారని ఆయన విజయానికి ఎవరు ఆపలేరని మెజార్టీ కోసమే ఎదురుచూస్తున్నారని ఆయన అభిప్రాయం చేశారు

# చప్తా కే గ్రామంలో కాంగ్రెస్ ప్రచారంలో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మండలం పరిధిలో చప్తా కే గ్రామంలో శనివారం వాడవాడలా లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ, మన ముద్దుబిడ్డ జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షేట్కార్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ... జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు తధ్యమని బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీని నారాయణఖేడ్ ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, గోవింద్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ పటేల్,శేషికాంత్,రాజు, మారుతీ శేరికర్, సాయి గౌండ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్ మార్చ్



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్ : శాంతి భద్రతలకు విగాథం కలగకుండా, ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కర్ణాటక పోలీస్,కేంద్ర సాయుధ బలగాలతో కలిసి రామన్నపేట మండల పోలీసుల కవాతు నిర్వహించారు. రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లు, రామన్నపేట ఎస్ఐ పి మల్లయ్య ఆధ్వర్యంలో రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నిదానపల్లి, శోభనాద్రిపురం, లక్ష్మాపురం, నీర్నెముల గ్రామాలలో కర్ణాటక పోలీస్,సాయుధ బలగాలతో కలిసి పోలీస్ అధికారులు గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారిలో ధైర్యాన్ని నింపే విధంగా ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా రామన్నపేట సీఐఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, దానికి పోలీసుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా కల్పిస్తున్నామన్నారు.

# బుర్ర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం. కన్నెగంటి వెంకటాచారి



రామన్నపేట-వాస్తవ తెలంగాణ న్యూస్: మండలంలోని నిర్నేముల గ్రామంలో బిజెపి నాయకులు సుర్వి మల్లేశం నేమనంది వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీల వద్ద మాజీ ఎంపీటీసీ సింగిల్ విండో డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వర చారి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బుర్ర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం అని,గత పది సంవత్సరాలలో నరేంద్రమోడీ కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బూర నర్సయ్య గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కట్కూరి బిక్షపతి కొమ్ము యాదయ్య సిందం లింగయ్య నకిరేకంటి సుదర్శన్ సుర్వి హరిబాబు కూనూరు సుధాకర్ గురుకు సైదులు బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి బ్రహ్మంగారి మఠం 74వ ఉత్సవాలు ప్రారంభం.

-శరబక లింగమయ్య ఏమటానికి వందల ఏళ్ల చరిత్ర
-74 ఏళ్ల క్రితం ప్లేగు వ్యాధి నుండి రక్షణకై మఠం నిర్మాణం



వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో :సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రేగోడ్ మండలం పరిధిలో రెండవ కందిమల్లయ్యపల్లిగా తెలంగాణ ఏకైక బ్రహ్మంగారి మఠంగా విరాజిల్లుతున్న రేగోడ్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా పాదుకల ఆహ్వానం మొదలు సోమవారం ఓంకార జెండా వందనం, మంగళ వారం గోవిందమ్మ గార్ల ఆరాధన, కుంకుమార్చన, బుధవారం నాడు గోపాల కాలువలు, సాయంత్రం పల్లకి ఊరేగింపు, గురువారం నాడు శరభక లింగమయ్య ఆరాధన, కొప్పు కళాకారులచే జడ కొప్పు ఆట కళా ప్రదర్శన, ఫలహార బండ్ల ప్రదర్శన, సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం, శుక్రవారం స్వాములవారికి మహా నైవేద్యం సమర్పణ, శనివారం ఉదయం రథోత్సవము సాయంత్రం కుస్తీ పోటీల నిర్వహణ పోలేరమ్మ బోనాల జాతర కార్యక్రమాలు జరగనున్నాయి. శరబాక లింగమయ్యకు వందల ఏళ్ల చరిత్ర రేగోడు మండల కేంద్రంలో శరబక లింగమయ్య గార్ల మఠానికి వందల ఏళ్ల చరిత్ర ఉంది, నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నిర్మాణానికి ముందే శరభక లింగమయ్య గార్ల జీవన ప్రస్థానం రేగోడు మండలంలో కొనసాగిందని చరిత్ర. స్థానికంగా ఆధ్యాత్మిక చింతన బోధిస్తూ అక్కడే కాలం వెళ్లదీశాడని తన మరణాంతరం సమాధి నిర్మించి స్థానిక ప్రజలు ఆయనను భక్తిశ్రద్ధలతో కొలుస్తున్నారు. ప్రతి ఏట వైశాఖ శుద్ధ నవమి నాడు మండలంలోని ప్రజలే కాకుండా పక్క మండలాల ప్రజలు సైతం ఫలహార బండ్లతో శరభక లింగమయ్య గార్లకు మొక్కులు చెల్లించుకుంటారు. గత్తర వ్యాధి నిర్మూలనకై బ్రహ్మంగారి మఠం నిర్మాణం సుమారు 74 సంవత్సరాల క్రితం రేగోడు మండల కేంద్రంలో ప్లేగు వ్యాధి విజ్రంభించడంతో స్థానికంగా విపరీతమైన మరణలు జరిగాయి. చికిత్స లేని సమయంలో మరణాలను కట్టడం చేయడానికి స్థానిక ప్రజలు బ్రహ్మంగారికి మఠం నిర్మిస్తామని మొక్కడంతో వ్యాధి తగ్గుముఖం పట్టింది. దీంతో కంది మల్లయ్య పల్లికి పాదయాత్రగా వెళ్లి అక్కడి మఠాధిపతుల అనుమతితో సమాధిపై పూలను ప్రసాదంగా స్వీకరించి వాటితో రేగోడు మండల కేంద్రంలో రెండవ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి సమాధిని అనంతరం మఠాన్ని నిర్మించారు. ఆనాటి నుండి స్వాములవారు నిత్య పూజలు అందుకుంటున్నాడు. ప్రతి ఏటా స్వామివారికి స్థానిక ప్రజలు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. అంగరంగ వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలకు మండలంలోని గ్రామాల నుండే కాకుండా పక్క మండలాల గ్రామాల నుండి సైతం తండోపతండాలుగా ప్రజలు స్వాముల వారి దర్శనం చేసుకుంటారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మఠం ఉత్సవాల నిర్వాణ కమిటీ ఆధ్వర్యంలో కందిమల్లయపల్లి వేద పాఠశాల అప్ప సముద్రం చంద్రశేఖర్ ఆచార్యులు గారి ఆధ్వర్యంలో పూజారి శివకుమార్ నిర్వహణలో ప్రతినిత్యం హోమం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా రుద్ర హోమం, చండీ హోమం, సుదర్శన్ హోమం, పుత్రకామేష్టి హోమం, నర దిష్టి హోమం, కాలసర్ప దోష హోమం రోజువారీగా నిర్వహిస్తున్నారు. హోమ కార్యక్రమంలో పాల్గొనడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి హోమ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రతి ఏటా బ్రహ్మంగారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక బయలు నాటక ప్రదర్శన కళాకారులు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి జీవిత చరిత్ర నాటకాన్ని ప్రదర్శిస్తారు. మంగళవారం నుండి ప్రారంభం కానున్నాయి. బయలు నాటకం ఈనెల శుక్రవారం 24వ తేదీ వరకు బయలు నాటక కళాకారులు ఆరు ఆటల ప్రదర్శన ఇవ్వనున్నారు. జీవిత చరిత్రను చూడడానికి మండలం నుండే కాకుండా రేగోడ్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సైతం వచ్చి ఆటను వీక్షిస్తుంటారు.

# సురేష్ షేట్కార్ గెలుపుతోనే ఖేడ్ అభివృద్ధి



**కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల నారాయణ**

వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైండ్ల నారాయణ శనివారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సహకారంతో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో ఉన్న సురేష్ షేట్కార్ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు అని మన నారాయణఖేడ్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి పార్లమెంటుకు పంపించాలని. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలు ప్రజలకు సంపూర్ణంగా అందుతాయని తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ముందుకెళుతుందని ప్రతి ఒక్కరు ఆ దిశగా ఆలోచన చేసి ఈ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ కి పట్టం కట్టాలని ఈ సందర్భంగా అన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.Štate 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850